# కోటేరు నర్సిరెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు

## చిమ్మపూడి గ్రామంలో చల్లా ప్రతిభారెడ్డి ఎన్నికల ప్రచారం

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి ఇందిరమ్మ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి గాను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం మేరకు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కోటేరు నర్సిరెడ్డి గెలుపే లక్ష్యంగా ఉదయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి, చిమ్మపుడి గ్రామం కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఇందిరమ్మ చీరలు కట్టుకొని బొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభారెడ్డి



మాట్లాడుతూ...ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఉచితంగా బస్ ప్రయాణం, ఉచిత గ్యాస్ సబ్సిడీ, వడ్డీలేని రుణాలు, ఉచితంగా గృహజ్యోతి, తదితర పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు అందుతున్నాయని అన్నారు. మహిళ అభివృద్ధి చెందడం అంటే యావత్ కుటుంబం అభివృద్ధి చెందినట్టేనని ఆమె అన్నారు. మహిళా మణులకు ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళలను మహరాణులు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలపించాలని ఆమె పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కోటేరు నర్సిరెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి మహిళలను కలుస్తూ బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నర్సిరెడ్డికి ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరలు ధరించిన మహిళలు చల్లా ప్రతిభారెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. నర్సిరెడ్డి గెలుపుతో చిమ్మ పూడి గ్రామం అభివృద్ధిలో పరుగులు పెడుతుందనీ, గ్రామాభివృద్ధికి గాను ప్రతీ ఒక్కరూ నర్సిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వినూత్నంగా ఇందిరమ్మ చీరలతో చల్లా ప్రతిభారెడ్డి నిర్వహించిన ప్రచారం చిమ్మపూడి గ్రామంలో ఆసక్తిగా మారింది. మరోపక్క ఇదే మండలంలోని అనేక గ్రామాల్లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా.తుమ్మల యుగందర్ కూడా రోడ్ షోలు నిర్వహించారు. ఆయన ప్రచారానికి మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వివిధ గ్రామాల్లో డా.తుమ్మల యుగందర్ పర్యటనలతో కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడాయి.



